తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
గురువారం
28 మార్చి 2024
Follow :

# పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 వినియోగించుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనంసాక్షి) :**

లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12ని వినియోగించుకోవాలన్నారు. సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాలను ఎన్ఐసి ద్వారా పొందుపరిచి, పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో సహా తమ వివరాలను పొందు పరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి, దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్ లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, పోలిసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది**






# పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ముప్పా రామారావు

కీసర, మర్చి 28 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముప్పా రామారావు అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో పట్టణ అధ్యక్షుడు ముప్పా రామారావు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపు కోసం కలిసికట్టుగా, ఐకమత్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షుడు సామల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయానికి, ప్రతి ఒక్కరు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వర గంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా రాజు ముదిరాజు, గుజ్జుక నర్మదా పరశురాం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.






## కాటేదాన్ పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

**రాజేంద్రనగర్, మార్చి 28 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కాటేదాన్‌లో గురువారం ఉదయం 5 గం లో సమయంలో పాయల్ బిస్కెట్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మూడవ అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే భారీ అగ్ని ప్రమాదం జరిగిందని మేనేజర్ తెలిపారు. ఈ అగ్ని ప్రమాదం తో వెంటనే అక్కడికి చేరుకున్న మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ మధు భద్రతను పెంచారు. ఉవ్వే ఎత్తున మంటలు ఎగిసి పడడంతో కింది అంతస్తులో పనిచేస్తున్న కార్మికులు భయంతో పరుగులు తీశారు. మేనేజర్ ఫోన్ చేసిన వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది అప్పటికే ఎగిసిపడుతున్న మంటలను ఆర్పడంలో విస్తృతంగా శ్రమించారు. ఈ అగ్ని ప్రమాదంతో ప్రాణనష్టం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కానీ ఎంత మేరకు ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. మంటలు దాటికి భవనం పూర్తిగా ఒక పక్కకు ఒరిగింది. ఏ క్షణమైన కూలి పోవచ్చని అనుమానిస్తున్నారు.

## బహుళ అంతస్తుల రహదారికి బస్సు షెల్టర్ తొలగింపు




**రాజేంద్రనగర్, మార్చి 28 (జనంసాక్షి) :** ప్రజా ప్రయోజనాలు గాలికొదిలేసి బహుళ అంతస్తుల స్వలాభం కోసం ఏకంగా దశాబ్దాల బస్ షెల్టర్ ని తొలగించారు. ఈ ఘటన మణికొండ క్వార్టర్ వద్ద బస్ స్టాప్ వెనుకవైపు ఓ ప్రైవేట్ నిర్మాణ సంస్థ ప్రయోజనాలకు రహదారి కోసం ప్రజలకు కోసం ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెడ్డు ను తొలగించడం ఏంటని స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అక్కడి కార్మికులను నిలదీయాలని మున్సిపల్ అధికారుల ఆదేశాలతో నే తొలగిస్తున్నామని అనడంతో విస్తూరు పోయిన స్థానిక ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో తిరిగి బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేశారు.

# ఎండాకాలంలో మీరు చల్లగుండ

- రోజురోజుకూ అధికమవుతున్న ఎండల తీవ్రత
- ఎండ బారినపడితే వడదెబ్బ, చర్మ వ్యాధులకు గురయ్యే అవకాశం
- ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన
- బయటకు వచ్చేందుకు భయపడుతున్న ప్రజలు

**దౌల్తాబాద్ మర్చి,28, (జనంసాక్షి):** రోజు రోజుకీ ఎండలు పెరిగిపోతున్నాయి సూర్యుడు తన ప్రతాపం చూపడం మొదలుపెట్టాడు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా మంది వడదెబ్బకి గురై వాంతులు, విరోచనాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎండ తీవ్రత నుంచి తప్పించుకోవచ్చు. సహజంగా మనిషి రోజుకు 7-8 లీటర్ల నీరు తాగాలని నిపుణులు చెబుతున్నారు. నీరసంగా అనిపిస్తే.. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీళ్ళు, పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగితే వెంటనే ఉపసమనం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, మంచినీళ్ల బాటిల్, తలకు క్యాప్ ధరించాలి. రోజు పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, రాగిజావా తదితర తీసుకోవడం



మంచిది. సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 5 గంటల తర్వాతే బయట పనులు చక్కబెట్టుకోవడం ఉత్తమం. బయటకు వెళ్లినప్పుడు సాధ్యమైనంత వరకు ఎక్కువ నీరు తాగాలి. తేలికగా జీర్ణమయ్యే ఆహారంతో పాటు పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. ఉక్కపోతకు శరీరంపై చెమటపొక్కులు వచ్చే అవకాశం ఉంది. వీటిని గిల్లడం వల్ల




ఇన్ఫెక్షన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. జీన్స్ లాంటి దుస్తులు కాకుండా తెల్లని కాటన్ వస్త్రాలు ధరించడం ద్వారా శరీరానికి గాలి సోకుతుంది. చెమట పొక్కుల సమస్య ఉండదు.

**ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

రోజు రెండుసార్లు స్నానం చేయాలి. తోలుతో చేసిన చెప్పులు వేసుకోవాలి. బిర్యానీలు, మాంసాహారం, శరీరానికి వేడి చేసే మసాల దినుసులు, కారం ఎక్కువగా ఉండే పచ్చళ్ళు, వేపుడు పదార్థాలు తినకూడదు. నూనే తక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది. అన్నం తిన్నాక చివరలో తప్పక మజ్జిగ అన్నం తినాలి. ఎక్కువ వేడి చేసిన వారు రోజు మూడు టీ స్పూన్‌ల సబ్జా గింజలను నానబెట్టుకుని తినాలి. లేదా గాజు గ్లాసులో మూడు వంతుల నీళ్ళను పోసి అందులో ఒక టీ స్పూన్ జీలకర్ర, కొంచం ఖండ శక్కర (మిశ్రి ) వేసి ఉదయం నానబెట్టి మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఆ నీటిని క్రమం తప్పకుండా త్రాగితే మంచి ఫలితాలు వస్తాయి. శరీరంలో ఉన్న అధిక వేడిని ఇది నివారిస్తుంది. ఉదయాన్నే కలబంద గుజ్జును సన్నగా తరుగుకుని తినడం వల్ల ఒంట్లో వేడి తగ్గుతుంది. నేరుగా తినలేని వారు రుచి కోసం కొంచెం చక్కర కలుపుకుని తినవచ్చు.

## ఎంఆర్ఎఫ్ హర్ష టైర్స్ షోరూం ప్రారంభం



**మేడిపల్లి (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంచందర్ సింగ్ కాలనీ యందు జక్క దేవేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన "ఎంఆర్ఎఫ్ హర్ష టైర్స్" షోరూమ్ ప్రారంభంభోత్సవ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ సంస్థ ప్రతినిధులు జాకబ్ సి జాకబ్, అమర్నాథ్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంఆర్ఎఫ్ టైర్లు భారత దేశంలో అత్యుత్తమమైన మంచి నాణ్యతతో ఎక్కువకాలం మన్నే కఠినమైన భూబాగాలను సైతం తట్టుకునే విధంగా ఉండటంతో ఎంఆర్ఎఫ్ అంటే దేశంలో టైర్లకు దాదాపు పర్యాయపదంగా మారిందన్నారు. హర్ష టైర్స్ తమ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మద్ధి యుగంధర్ రెడ్డి, కౌడే పోచయ్య, ఏంపల్ల అనంతరెడ్డి, పద్మారెడ్డి, కో ఆప్షన్ ఇర్ఫాన్,నాయకులు బండారి రవీందర్, లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆలవాల దేవేందర్ గౌడ్, పప్పులు అంజిరెడ్డి, జావీద్ ఖాన్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ అంబేద్కర్ జయంతిని అధికారి కంగా జరపాలి

**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** ఏప్రిల్ 14న జరిగే డాక్టర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధి కారికంగా జరపాలని శామీర్ పేట్ మండల దళిత సంఘం అధ్యక్షులు వజ్జల మురళి అన్నారు. గురువారం అంబేద్కర్ జయంతిని జిల్లా యంత్రాంగం శామీర్ పేట్ మండల కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద జరపాలని మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో దళిత సేన అధ్యక్షులు మురళి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

**యాలాల్ మార్చి 28 (జనంసాక్షి) :** యాలాల మండలం అగ్గనూరు గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ఆటో జీపు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దామరచెడు లో జరిగిన పెళ్లి శుభకార్యానికి స్వంత ఆటోలు వెళ్లి వస్తున్న కుటుంబ సభ్యులలో మల్లప్ప అనే 45 సంవత్సరాల వ్యక్తి మృత్యువాత పడ్డాడు. క్షతగాత్రులను తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జీపు డ్రైవరు పరారీలో ఉన్నాడు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు : కార్పొరేటర్



**అల్వాల్, మార్చి 28 (జనంసాక్షి) :** మండుటెండలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ బటన్ కూడా లోని చలివేంద్రాన్ని కార్పొరేటర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, నరేందర్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీశైలం యాదవ్, సంతోష్ రెడ్డి, కిట్టు, ఆనంద్, రమేష్, గోపాల్, ఆంజనేయులు, సాయికుమార్, గణేష్, సంపత్, శ్యామ్ కుమార్, పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు

**దౌల్తాబాద్ మర్చి 28,(జనం సాక్షి):** దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడకుండా ఎంపీడీవో విజయలక్ష్మి మందు జాగ్రత్తలు చేపట్టారు. మండలంలోని మాటూరు,చంద్రకల్ గ్రామాల్లలో త్రాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉంటుందని ముందు జాగ్రత్తతో గతంలో వేసిన బోర్ల దగ్గరికి వెళ్లి నీటి శాతం ఎంతవరకు ఉందని ప్రస్తుతానికి వాటినుండి ఎంతవరకు నీటిని పొందవచ్చు అని తెలుసుకొని ముందు జాగ్రత్తలు చేపట్టారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా ముందు జాగ్రత్తగా తాగునీటి సమస్యలు రాకుండా





పరిష్కరిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట్ గురుకుల మహిళ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్

**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** టీఎస్ డబ్ల్యూ ఆర్‌డిసి జగద్గిరిగుట్ట షామీర్పేట్ కాలేజీలో హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట) షామీర్పేట్ లో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్



ఆధ్వర్యంలో హాట్ ఫుల్ నెస్ ట్రైనర్ ఎం ఎస్ ఎన్ రెడ్డి, సి హెచ్ ప్రశాంతి, లక్ష్మిలు కాలేజీకి విచ్చేసి విద్యార్థులకు మెడిటేషన్ చేయించి విద్యర్థులకు మనసును ప్రశాంత పరిచారు. ఈ ప్రోగ్రాం 3రోజుల పాటు ఉంటు0దని కళాశాల అధ్యాపకులకు హార్ట్ యోగ అబ్యాసం ఇచ్చారు .ఈకార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

### గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి చిగురుపాటి

**హైదరాబాద్, (జనంసాక్షి) :** ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు పెద్దలు, అటువంటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడంలో జాగ్రత్తగా ఉండాలని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి చిగురుపాటి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యక్తిగతమైనది కాదన్నారు. ఆరోగ్యంగా ఉండటం ద్వారా ప్రపంచ వృద్ధిలో భాగం అవుతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో గ్రాన్యూల్స్ నిబద్ధతకు తిరుగులేదన్నారు. మంచి ఆరోగ్యం ఒక ప్రత్యేక హక్కు కంటే ఎక్కువ అన్నారు. అది ప్రాథమిక హక్కు అన్నారు. అవసరమైన కమ్యూనిటీలకు సహాయం చేయడానికి గ్రాన్యూల్స్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఫార్మా పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న గ్రాన్యూల్స్ ఇండియా ఔషధాలను సరసమైన ధరలలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం పని చేస్తుందన్నారు. స్థానిక, ప్రపంచ స్థాయి సమాజ శ్రేయస్సును ప్రోత్సహించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నామని పేర్కొన్నారు.

## బస్సును ఢీకొట్టి టిప్పర్ బోల్తా



**శంషాబాద్, మార్చి 28 (జనంసాక్షి) :** శంషాద్ మండల పరిధిలోని కాచారం చౌరస్తా వద్ద షాబాద్ నుంచి వస్తున్న ఆర్టిసి బస్సును శంషాబాద్ వైపు నుంచి టిప్పర్ లారీ వేగంగా బస్సును ఢీకొట్టడంతో బస్సులోని మహిళా కండక్టర్‌తో సహా ప్రయాణికులకు స్వల్పంగా గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలైన ప్రయాణికులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీమండల నూతన అధ్యక్షులుగా వీరేందర్ రెడ్డి

## నియమించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు మార్చి 28(జనంసాక్షి)** బీఆర్ఎస్ పార్టీ మండల నూతన అధ్యక్షులుగా వీరేందర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నియమిస్తు నియామకపత్రంఅందజేశారు. తాండూరు మండలంలో నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి ఎట్టకేలకు భర్తి చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వీరేందర్ రెడ్డి. ప్రకటించారు. గతంలో పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగిన గుర్రంపల్లి రాందాస్ అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి సుమారు నాలుగు నెలల పాటు మండల పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఏర్పడింది. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మండలంలోని కోటబాస్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సిరిగిరిపేట్ వీరేందర్ రెడ్డిని మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా నియామకమైన వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా నియమించినందుకుగాను మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తా తాండూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్



**తాండూరు మార్చి 28 (జనం సాక్షి)** ఎట్టకేలకు పారవెల్లి నిందితుడి ని పట్ట ఎట్టకేలకు పరారీలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. పట్టణ సీఐ జి. సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ పట్టణం గాంధీనగర్లో నివసిస్తున్న మ్యాదరి రవి తండ్రి అనంతయ్య, వయస్సు 38 సంవత్సరాలు. కేసు వివరాలు..తేది 22.03.2024 నాడు ఫిర్యాది గుల్ల బాలయ్య తండ్రి చెన్నయ్య, వయస్సు 33 సం,, రాలు, కులం ముదిరాజ్, వృత్తి: ఆటో డ్రైవర్, రాజీవ్ కాలనీ, తాండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేశారు. తను సుమారు 4 నెలల క్రితం మ్యాదరి రవి తండ్రి అనంతయ్య వయస్సు 38 సం, వృత్తి వ్యాపారం, నివాసం గాంధీ నగర్, తాండూర్ అనే వ్యక్తి వద్ద అవసరాల నిమిత్తం రూ. 5000 రూపాయలుఅప్పుగా తీసుకుని రూ. 500 రూపాయలు చొప్పున రెండు నెలలు వడ్డీ చెల్లించాడు. తనవద్ద డబ్బులు లేనందున ఒక నెల వడ్డీ కట్టలేదు. తేది 25.02.2024 నాడు ఉదయం 10 గంటలసమయంలో బాలయ్య ఇందిరానగర్ లో వెళుతుండగా అప్పు ఇచ్చిన మ్యాదరి రవి, తన ఇంట్లోకి పిలుచుకొని వెళ్లి బయటకి వెళ్లకుండా గేట్ మూసివేసి బూతులు తిడుతూ, చేతులతో మరియు కట్టేతోకొడుతు చంపేస్తానని బెదిరించాడని మరియు ఇట్టి సంఘటనను తన కొడుకుతో ఫోన్ లో వీడియో తీయించినాడనీ ఆ వీడియో నీ అందరికీ ప్రచారం చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా బాధితుడు బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు రవి పైన తాండూరు పోలీస్ స్టేషన్ లో క్రైం. నంబర్. 91/2024, యు/ఎస్ 342,324,323,504 మరియు 506 ఐపిసి ఈ కేసులో తేది 22.03.2024 నాడు నిందితునికి దర్యాప్తులో పోలీసులకు సహకరించల్సిందిగా నోటీసులు ఇవ్వడం జరిగింది.

కానీ ఈరోజు వరకు నిందితుడు పోలీసు స్టేషన్కు హాజరు కాకుండా దర్యాప్తుకు సహకరించనందున గురువారం తేది 28.04.2024 నాడు నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ ఫోటోలు, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేస్తే వారి పైన చట్ట రీత్యా కఠినమైన చర్యలు తప్పని హెచ్చరించారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ప్రారంభోత్సవం



**వికారాబాద్రూరల్ మార్చ్ 28 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ శుక్రవారం ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాటు చేస్తున్నారు వికారాబాద్ నుంచి ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతారని ఆయన చేతుల మీదుగానే ప్రజాభవన్ ప్రారంభం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పేట వికారాబాద్ బంటారం కోట్పల్లి ధరూర్ వికారాబాద్ మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు అనుబంధం సంఘాల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సుధాకర్ రెడ్డి తెలిపారు.

## రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

### సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి



**తాండూరు మార్చి 28(జనంసాక్షి) :** రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో ఉన్న రైతులకు కొత్తగా ఎల్ టి రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. రుణమాఫీ పొందిన రైతులకు చెక్కులను కూడా అందజేశామని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని రైతులకు సకాలంలో యూరియా, డిఎపి, కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు గోపాల్, పద్మమ్మ,సుగుణమ్మ, వెంకటప్ప, గేమ్య, సొసైటీ మేనేజర్, సిబ్బంది ఫయాజ్, పెంటప్ప ,ప్రవీణ్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న రుణాలు చెల్లించి అభివృద్ధికి సహకరించండి



**బషీరాబాద్, మార్చ్ 28 (జనం సాక్షి)** బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంద్గి చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు పొందాలని అదేవిధంగా రైతులకు వచ్చే వర్షాకాలంలో పంటలకు వేసుకోవటానికి ఎరువులకు ఎలాంటి కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,పిఎసిఎస్ డైరెక్టర్లు రంగారెడ్డి, హన్మంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి,పిఎసిఎస్ సీఈవో బందప్ప,సిబ్బంది ఫారుక్,శేఖర్,తుకారాం,తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కేవీఆర్దే విజయం

### అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, మార్చి 28 (జనం సాక్షి)** చేవెళ్ల పార్లమెంట్ లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారికి బహుమతిగా ఇద్దామని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నర్కుడ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సహా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, సామ రంగారెడ్డి, బీజేపీ కంటెస్టేట్ ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజా ఆశీర్వాద యాత్రతో జనం ముందుకు వెళ్లారు కేవీఆర్. ఈకార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం సహా అన్ని మోర్చాల నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక





**తాండూరు మార్చి 28 (జనంసాక్షి) :** తాండూర్ న్యాయవాదుల సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా ఆగ్గనూరు పినమోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పంజుగుల గుండప్ప,ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సహకార దర్శిగా మహమ్మద్ ఫరీద్, కోశాధికారిగా బి. రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎద్రామి విశ్వనాథ్ తెలిపారు, అలాగే న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా కావడానికి సహకరించిన అందరూ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అందరికీ అధ్యక్షులు ఎన్నికైనటువంటి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపినారు. అదేవిధంగా మహిళా న్యాయవాదుల ప్రతినిధిగా సోఫియా బేగంను నియమించడం జరిగింది, కమలాకర్ అడ్వకేర్ ను లైబ్రరియన్ గా నియమించడం జరిగింది, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అబ్దుల్ కలాం, ఆంజనేయులు, రామ్మోహన్ రావు, జిలాని లను నియమిస్తున్నట్లు అధ్యక్షులు మరియు కార్యదర్శి తెలిపారు.

## ప్రజాభవన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జయప్రదం చేయండి



**వికారాబాద్ రూరల్, మార్చ్ 28 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రారంభమయ్యే ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొనాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీపీలు జడ్పిటిసిలు మున్సిపల్ చైర్ పర్సన్ లు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వేమారెడ్డి సూచించారు

## మక్కా మసీదులో ఉజూ ఖానా ప్రారంభం



**కొడంగల్ మార్చి28(జనంసాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో మక్కా మసీదులో కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్ గురువారం రోజు ఉజూ ఖానా ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు. మన్నన్ హైబర్, కరీం అష్రఫీ, రషీద్ సాబ్, షేక్ ఆదిల్, మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

### కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చి 28 (జనం సాక్షి)** మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. గురువారం మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సాగర్ రావులు హనుమంత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం బొడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసంతీసుకుంటున్న నిర్ణయాలకు ఆకర్షితునై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దినేష్ పుట్టినరోజు వేడుకలు



**మల్కాజిగిరి,మార్చ్28 (జనంసాక్షి )**మౌలాలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గౌలీకర్ దినేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సఫిల్ గూడ మినిట్ ట్యాంక్ బండ్ పై ఘనంగా జరిగాయి. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ పలువురు పార్టీ నాయకులు దినేష్ కుమార్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోని ప్రజలకు సేవ చేయాలని వారు కాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బద్దం పరుశురాం రెడ్డి,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్,రాము యాదవ్, భాగ్యానందరావు,సత్యనారాయణ, ఇబ్రహీం ,శైలేందర్,కాశి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**చేవెళ్ళ,మార్చి 28 (జనంసాక్షి)** సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కాంప్లెక్స్ చేవెళ్ల కోర్టు న్యాయవాదుల బార్ ఎలక్షన్ ఆఫీసర్ జి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గౌతంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యానందం లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, సహకరించిన,సీనియర్, జూనియర్ న్యాయవాదులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుపోతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. న్యాయవాదుల సమస్య సహకారంతో నూతనంగా ఎన్నికైనటువంటి భార్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. జాయింట్ సెక్రటరీ ఎం.డీ తాజుద్దీన్,కోశాధికారి జనార్దన్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి ముక్తార్ షరీఫ్, లైబ్రరియన్ గోపాల్, మహిళా ప్రతినిధి పి రోజా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సభ్యులు శ్రీధర్, యాదగిరి గౌడ్, రవీందర్, శివరాజ్ గౌడ్, ఈశ్వర్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### చూడముచ్చటగా కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

### పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు



**తలకొండపల్లి మార్చి28(జనంసాక్షి):**తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేద పండితులు రామాంజనా చార్యులు,గోపాలచార్యులు మంత్రోచరణల మధ్యన భాజా భజంత్రీలతో వైభవోపెతంగా చూడముచ్చటగా జరిపించారు.కళ్యాణాన్ని తిలకించడానికి దేవుని పడకల్ గ్రామంతో పాటు పడకల్ లింగరావుపల్లి తలకొండపల్లి రామకృష్ణాపురం,పలు గ్రామాల నుంచి ప్రజలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర టీఎస్ పిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి సునీత దంపతులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దైవ సంకల్పంతో ముందుకు వెళ్తే ఎంతటి కార్యాలైనా సాధిస్తారని,ప్రజలందరూ దైవానుగ్రహంతో ముందుకు సాగాలని అన్నారు.మనం కష్టపడి సంపాదించిన దాంట్లో కొంతైనా దైవ కార్యక్రమాలకు ఖర్చు చేయాలని సూచించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కళ్యాణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సునీత,పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి,సాయిరాం మెడికల్ షాపు రాము,దేవాలయ కార్యనిర్వహణాధికారి స్నేహలత,ఆలయ ధర్మకర్త లట్టుపల్లి రాజ్ కుమార్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం,ఉప సర్పంచ్ తిరుపతి,రాము,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాపై కబ్జా అభాండాలు వేయడం సరికాదు

### కార్పొరేటర్ల పై పరువు నష్టం దావా వేస్తాం

### పట్టాదారుడు జగదీశ్వర్ గౌడ్



**రాజేంద్రనగర్, మార్చి 28 (జనం సాక్షి)**బండ్లగూడ జాగీర్ కిస్మత్ పుర సర్వేనెంబర్ 181 లో కబ్జాకు పాల్పడ్డామని బీఆర్ఎస్ కార్పొరేటర్లు నాపై, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పై అబండాలు వేయడం సరికాదని స్థానిక పట్టాదారుడు జగదీశ్వర్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వంద సంవత్సరాల క్రితం నుంచి మా తాతల కాలం నుంచి వ్యవసాయ భూమిగాఉందని179,180 సర్వే నెంబర్ లలో మా పూర్వీకుల సమాధులు ఉన్నాయని ఆయన తెలిపారు.180 సర్వే నెంబర్ గుండా రాకపోకల రహదారి ఉందని, కానీ మాపై 181 ప్రభుత్వ స్థలం లో ఎక్కడ కూడా మేము కబ్జాకు పాల్పడలేదని, మా స్థలంలోనే ప్రజల రాకపోకల కోసం మాజీ మేయర్ మూడు అడుగుల స్థలం కోరగా మేము ఇచ్చామనిఅసలు విషయానికొస్తే ప్రభుత్వం నష్టపోకుండా ఫ్లాట్ యజమాని నష్టపోతున్నారని దీనిపై సర్వే చేయిస్తేతెలిసిపోతుందని ఆయన స్పష్టం చేశారు.నాపై అసత్య ఆరోపణలు, అబండాలు వేసిన వారిపై పరువు నష్టం దావా వేసికోర్టుకు ఇడుస్తానని హెచ్చరించారు.తహసీల్దార్ నిర్ణయించిన హద్దులతో కాంపౌండ్ వాల్ నిర్మిస్తాం కమిషనర్ బి. శరత్ చంద్రనిర్మాణ క్రమంలో హద్దులు చెరిగిపోవడంతో తహసీల్దార్ కు లెటర్ పెట్టి తిరిగి గతంలో సూచించిన హద్దుల ప్రకారం స్థలంనపరిశీలించి, స్వాధీనం చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతామని అన్నారు.

# ఘనంగా జినుకుంట్ల భాస్కర్ జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి మార్చి28(జనం సాక్షి) :**రంగారెడ్డి జిల్లా రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు జినుకుంట్ల భాస్కర్ జన్మదిన వేడుకలు మాననీయ అమరలింగన్న శివాజీ,స్ఫూర్తి కేంద్రం ఇన్చార్జి నాగేశ్వర రావు,శివ శంకర్ జి,పత్తికొండ రామన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జినుకుంట్ల భాస్కర్ హిందూ ధర్మం సమాజ స్థాపన కొరకు కృత నిశ్చయంతో పనిచేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు.ఇంకా తను జీవితంలో సమాజ సేవకై దేవుడు శక్తినిచ్చి ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందుకు వెళ్లాలని దివ్య ఆశీస్సులు అందజేశారు.ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి వారికి కష్టసుఖాల్లో పాలు పంచుకొని ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను సద్వినియోగం పరుచుకునే విధంగా వారి సంక్షేమ పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు నాగిళ్ల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్,తలకొండపల్లి మండల అధ్యక్షులు చెన్నంశెట్టి పవన్,ప్రధాన కార్యదర్శి దొరుబాయి శ్రీకాంత్,మండల కో కన్వీనర్ ఎంగి రాజు,మల్లేష్, ఉప్పురమేష్, ఎస్సీ రిజర్వేషన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల అభిరుచులను ప్రోత్సహించాలి

**బిల్లీ బేర్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలతి**
**ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**



**కీసర, మర్చి 28 (జనంసాక్షి) :** విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ, ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని బిల్లీ బేర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి కోరారు. నాగారం మున్సిపాలిటీ బాబు రెడ్డి నగర్ కాలనీలోని బిల్లీ బేర్స్ హెూవార్డ్ ప్రీ స్కూల్ లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ మాలతి హాజరై విద్యార్థులకు పట్టాలు అందించి సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చిన్నారుల అభిరుచులను అలవాట్లను గుర్తించి, తల్లిదండ్రులూ మరింత ప్రోచహిస్తే మెరుగైన పలితాలు సాధిస్తారన్నారు. తమ పాఠశాలలో యూకేజీ పిల్లలకు నిర్వహించిన కార్యక్రమాలను, వారు సాధించిన విజయాలను, విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేసి వారిని అభినందించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మొత్తం



55 మంది యూకేజీ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అపర్ణ, తేజస్విని, శిరీష, ఆయేషా, బిజయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమ్మవార్లు, బొడ్రాయి ప్రతిష్ట

**కీసరలో ఘనంగా పోచమ్మ, శ్రీ ఎలమ్మ, శ్రీ ఈదమ్మ అమ్మవార్ల పున:ప్రతిష్ట**

**కీసర, మర్చి 28 (జనంసాక్షి) :**

కీసరగుట్ట శ్రీ పోచమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి, ఈదమ్మ తల్లి, నాభి శిల బొడ్రాయి ప్రతిష్ట, పూజ జలదివాసం కార్యక్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం పూర్వక ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ ఈదమ్మ అమ్మవార్ల మరియు బోడ్రాయి (నాభిశీల) గ్రామ, ప్రదక్షిణ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువందనంతో ప్రారంభమై శాన్తిపాఠం, గోపూజ గణపతి పూజా, పూణ్యాహవాచనం, పంచగవ్యనిధి, అఖండ దీపారాధన, ఋత్విక్ వరణం, యాగశాల ప్రవేశం నవగ్రహ మాతృక స్థాపన ప్రధాన దేవత స్థాపన, పూజలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటిసి, మాజీ ఉపసర్పంచ్ రమేష్ గుప్త, మాజీ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ గుప్త, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# నేడు ఆటోనగర్‌లో ప్రఖ్యాత గ్రేట్ బాంబే సర్కస్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ మార్చి 28 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆటోనగర్ లో జింకల పార్క్ ఎదురుగా గ్రేట్ బాంబే సర్కస్ 29న సోమవారం సాయంత్రం ప్రారంభోత్సవం చేయనున్నట్లు నిర్వాహకులు కే యం సంజయ్ తెలిపారు. గురువారం నాడు ఆటోనగర్ ని సర్కస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కే యం సంజయ్, పి ఆర్ ఓ సంపత్ లు మాట్లాడుతూ భారతదేశంలోనే చరిత్ర కలిగిన అతి పురాతనమైన ప్రఖ్యాత గ్రేట్ బాంబే సర్కస్ దాదాపు 100 సంవత్సరాలు చరిత్ర కలిగినదని తెలిపారు.. ఈ సర్కస్ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారని పేర్కొన్నారు. 30 సంవత్సరాల తర్వాత ఆటోనగర్ లో మా సర్కస్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రేట్ బాంబే సర్కస్ ప్రపంచ ప్రసిద్ధ, దయాబాలో, స్వింగింగ్ జిమ్ విన్యాసాలు, కంటెర్షన్, రోలర్ బ్యాలెన్స్, స్కేటింగ్, ఫుట్ బాస్కెట్బాల్, రష్యన్ హుల హూప్, స్కైవాక్ వంటి అద్భుతమైన విన్యాసాలు పరిచయం చేసింది.ట్రాంపోలిన్, ఎక్సోటిక్ డాగ్ షో, కాలిక్యులేటింగ్ డాగ్, ఫ్లయింగ్ ట్రాపిజ్, ఫైర్ డాన్స్ తదితర విన్యాసాలు కళాకారులచే ప్రదర్శింపబడుతాయని అన్నారు. ఈ సర్కస్ ఆటోనగర్ లో 25 రోజులపాటు కొనసాగుతుందని ప్రతిరోజు మధ్యాహ్నము 1 గంటకు, సా, 4 గంటలకు, సా.7 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టికెట్ల ధరలు రూ.100, 200, 300 నిర్ణయించినట్లు తెలిపారు. ఫోన్ ద్వారా కూడా టికెట్లు బుక్ చేసుకోవచ్చని వివరాలకు సెల్ 8886033773, 74, 75, 76 సంప్రదించి ప్రదర్శనకు 30 నిమిషాల ముందు రావాలని కోరారు.

# పరిశ్రమలొస్తేనే ఉపాధి అవకాశాలు

**త్వరలో సెగ్మెంట్‌కు సిమెంట్ ఫ్యాక్టరీ**
**కొడంగల్ భూముల ధరకు కోకాపేటంత పెరగాలె**
**పట్టాభూములకు మాదిరిగా అసైన్డ్ ల్యాండ్స్ కూ పరిహారం**
**అద్దమోలె మెరువాలె.. ఆదర్శంగా నిలువాలె**
**ముఖ్య నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**



**కొడంగల్,మార్చి28 (జనంసాక్షి) :** కొడంగల్ మరో కోకాపేట కావాలన్నదే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదర్శంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుతానని ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగాలంటే రైతులు భూములు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో కొడంగల్ లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోకాపేటలో ఎకరం వంద కోట్లకు ఎందుకు పలికిందంటే అక్కడ అభివృద్ధి జరిగినందునే అన్నారు. కొడంగల్ లో భూముల ధరలు కూడా కోకాపేటంత పెరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, కొడంగల్ ను అద్దమోలె మెరిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్ ను నిలుపుదామని అన్నారు. పట్టా భూములకు ఎంత పరిహారం ఇస్తామో.. అసైన్డ్ ల్యాండ్స్ కు కూడా అంతే ఇస్తామని, ఈ విషయాన్ని తాను అధికారులకు చెప్పినట్టు సీఎం తెలిపారు. కొడంగల్ లో అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రజలు తాండూరు, రాయిచూర్, పరిగి, హైదరాబాద్, మహబూబ్ నగర్ కు పోతునారని, ఇక్కడ అభివృద్ధి చేసుకుంటే ఆ పట్టణాల వాళ్లే మన దగ్గరకు వస్తారని అన్నారు. తనను కొడంగల్ ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, తాను రాకున్నా 33 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి గెలిపించి అసెంబ్లీకి పంపారని, ముఖ్యమంత్రిని అయి వచ్చానని అన్నారు. మనకు వచ్చిన అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగిద్దామని చెప్పారు. నారాయణపేట?కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకునీళ్లు ఇచ్చుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు. కొడంగల్ ను అద్దమోలె మెరిసేలా తీర్చిదిద్దుదామని అన్నారు